News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :326 | ఖమ్మం | మంగళవారం జనవరి 6, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# కలిసి ఎదుగుదాం

## తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలొద్దు

## గోదావరి నీటిని తెలంగాణ వాడుకున్నా అభ్యంతరం లేదు

## ముఖ్యమంత్రి చంద్రబాబు

రెండు తెలుగు రాష్ట్రాలూ కలిసి సాగాలని.. ఒకరికొకరు సహకరించుకుందామని, ఎలాంటి విద్వేషాలు లేకుండా కలిసి నడుద్దామని, ప్రపంచంలోనే అత్యున్నత జాతి స్థాయికి ఎదుగుదామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. గుంటూరులో మూడో ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు వేడుకల్లో భాగంగా సోమవారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. మదరాసీ నుంచి తెలుగుజాతిగా గుర్తింపు తెచ్చుకున్నప్పటి నుంచి ప్రపంచంలోనే తెలుగువారు ఎంత గొప్పగా ఎలా ఎదిగారో, సైబరాబాద్ ఐటీ విప్లవం ప్రపంచంలో మన స్థానాన్ని ఎలా నిలబెట్టిందో వివరించారు. తెలుగువారు ప్రపంచంలోనే అగ్రశ్రేణికి ఎదగాలంటే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు

వివరాలు 2లో..

- బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగం ఎనిమిది పేజీలే
- బీఆర్ఎస్ చానల్, పేపర్ నాకు ఎప్పుడూ సపోర్ట్ చేయలే
- ఎన్ని అవమానాలు ఎదురైనా నవ్వుకుంటూ పనిచేశా
- ఉద్యమంలో పనిచేసిన వాళ్లను ఆగం చేస్తరనుకోలే
- 20 ఏండ్ల శ్రమను గుర్తించకుండా సస్పెండ్ చేశారు
- మండలిలో ఎమ్మెల్సీ కవిత తీవ్ర భావోద్వేగం





# నిండుసభలో కవిత కంటతడి

**ప్రశ్నించినందుకే పార్టీ నుంచి బయటికి పంపిండ్రు**

**కనీసం నన్ను వివరణ కూడా అడగలేదు**

- నైతికత లేని పార్టీ భారాస
- నాది ఆస్తి పంచాయితీ కాదు.. ఆత్మగౌరవ పోరాటం
- వ్యక్తిగా వెళ్తున్నా.. రాజకీయ శక్తిగా చట్టసభకు తిరిగివస్తా
- మండలిలో కవిత భావోద్వేగ ప్రసంగం
- వచ్చే ఎన్నికల నాటికి రాజకీయ పార్టీగా 'జాగృతి' ఎదుగుతుందని ప్రకటన

వివరాలు 2లో..

"భారాస 8 పేజీల రాజ్యాంగం ఒక పెద్ద జోక్. ఆ పార్టీలో రాజ్యాంగ స్ఫూర్తి లేదు. నన్ను సస్పెండ్ చేయడానికి రాత్రికి రాత్రే క్రమశిక్షణ చర్యల కమిటీ పుట్టుకొచ్చింది. నైతికత లేని పార్టీలో నేను ఉండను. ఇది ఆస్తుల పంచాయితీ అని కాంగ్రెస్ అంటోంది. మా కులదైవం లక్ష్మీనరసింహస్వామి, నా ఇద్దరు కుమారులపై ప్రమాణం చేసి చెబుతున్నా. నాది ఆస్తుల పంచాయితీ కాదు.. ఆత్మగౌరవ పోరాటం. ఇక్కడి నుంచి వ్యక్తిగా వెళ్తున్నా.. రాజకీయ శక్తిగా చట్టసభకు తిరిగివస్తా. వచ్చే ఎన్నికల నాటికి 'తెలంగాణ జాగృతి' రాజకీయ పార్టీగా ఎదుగుతుంది. ఒక ఆడబిడ్డగా ముందడుగు వేస్తున్నా..

## తెలంగాణలో జనసేన 'అడ్ హాక్..

# రాష్ట్ర కమిటీలను రద్దు

### క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై ఫోకస్



హైదరాబాద్: జనసేన పార్టీకి సంబంధించిన తెలంగాణ రాష్ట్ర కమిటీలను రద్దు చేశారు.. అయితే, వాటి స్థానంలో అడ్ హాక్ కమిటీలను నియమించారు. రాష్ట్రంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ, వీరమహిళ, యువజన, విద్యార్థి విభాగ కమిటీలను రద్దు చేసి, వాటిస్థానంలో కొంతమంది సభ్యులతో తాత్కాలికంగా అడ్ హాక్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు 30 రోజుల పాటు పనిచేయనున్నాయి. ప్రతి నియోజకవర్గం, జీహెచ్ఎంసీ పరిధిలోని 300 వార్డుల్లో పర్యటించి కనీసం ఐదుగురు సభ్యులతో జాబితాలను సిద్ధం చేసి పార్టీ కార్యాలయానికి అందజేయనున్నారు. త్వరలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేలా నూతన కమిటీలను ప్రకటించనున్నారు.

## బంగ్లాదేశ్‌లో మరో హిందువు

# దారుణ హత్య..

## గల్లీలోకి గుంజుకుపోయి కాల్చి చంపిన్రు !



ఢాకా: బంగ్లాదేశ్‌లో హిందువులపై దురాగతాలు కొనసాగుతున్నాయి. ఒక వార్తాపత్రికకు యాక్టింగ్ ఎడిటర్‌గా ఉన్న 45 ఏళ్ల రాణా ప్రతాప్ అనే జర్నలిస్ట్‌ఎను కాల్చి చంపారు. సోమవారం సాయంత్రం 6 గంటల సమయంలో నైరుతి బంగ్లాదేశ్‌లోని జషోర్‌లోని మణిరాంపూర్ ఉప జిల్లాలోని కోపాలియా బజార్ ప్రాంతంలో ప్రతాప్ హత్యకు గురైనట్లు అధికారులు తెలిపారు. మనోహర్‌పూర్ యూనియన్ పరిషత్ చైర్మన్ అక్తర్ ఫరూక్ మింటు ఈ ఘటనపై మాట్లాడుతూ.. పొరుగున ఉన్న కేశబ్‌పూర్ ఉప జిల్లాలోని అరువా గ్రామానికి చెందిన పాఠశాల ఉపాధ్యాయుడి

వివరాలు 2లో..

# ఈ నెల 18న మేడారంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- జనవరి 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర
- ఈ నెల 19న మేడారం గద్దెల పునరుద్ధరణ
- రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గద్దెల పునరుద్ధరణ



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 18న మేడారం వెళ్లనున్నారు. జనవరి 28 నుంచి 31 వరకు జరిగే మహా జాతరకు ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. అమ్మవార్ల గద్దెల పునరుద్ధరణతో పాటు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు.వేలాది మంది భక్తులు నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ నెల 19న మేడారం గద్దెల పునరుద్ధరణ జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పునరుద్ధరణ కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సహా మంత్రులు హాజరు కానున్నారు.కాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సభాపతి, ఇతర మంత్రులకు మేడారం మహా జాతరకు ఆహ్వానం అందింది. అసెంబ్లీలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ ఆహ్వాన పత్రికలను అందించారు. మేడారం అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.230 కోట్లు కేటాయించింది.మేడారంలో ఇప్పటికే భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం సెలవు దినం కావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి సుమారు 2 లక్షల మంది భక్తులు తరలి వచ్చారు. జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి, జంపన్న, నాగులమ్మకు ముడుపులు కట్టి తమ భక్తిని చాటుకున్నారు. గద్దెల వద్ద పసుపు, కుంకుమ సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# ఎవరైనా పార్టీలు పెట్టుకోవచ్చు..

## కవిత ఆత్మగౌరవం ఆమె కుటుంబ అంశం

## కేఏ పాల్ కూడా పెట్టారు

## బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు



హైదరాబాద్: ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీలు పెట్టుకోవచ్చని బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు అన్నారు. కవిత పెట్టబోయే పార్టీపై ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చే యించాలని అన్నారు. ఆమె ఆత్మగౌరవం దెబ్బతినటం అనేది వాళ్ల కుటుంబ అంశమని అన్నారు. కవిత పార్టీతో బీజేపీకి ఎలాంటి నష్టమూ ఉండబోదన్నారు. తెలంగాణ ప్రజలుబీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. కవిత తప్పు చేసింది కాబట్టే జైలుకు వెళ్లిందని చెప్పారు. బీజేపీ కక్ష పూర్వక రాజకీయాలకు వ్యతిరేకమని చెప్పారు.

# పోలవరం- నల్లమల సాగర్ కు మేం వ్యతిరేకం..

# అంతర్రాష్ట్ర నిబంధనలకు విరుద్ధమన్న మంత్రి

- మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నయ్
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే రాయలసీమ లిఫ్ట్ ఆగింది
- నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిట్ చాట్


హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరంలలో వ్యతిరేకిస్తున్నట్టు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. మాజీ మంత్రి హరీశ్ రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం నల్లమల్ల

వివరాలు 2లో..



# వరద జలాల పేరుతో అసలుకు ఎసరు..

### ఏకపక్షంగా పోలవరం నల్లమల సాగర్ లింక్



- 200 టీఎంసీలు తరలించుకునేందుకు ఏపీ యత్నం
- 480 టీఎంసీలను మించి వాడుకునే ప్లాన్
- సుప్రీంకోర్టులో తెలంగాణ తరపున సింఘ్వీ వాదనలు
- ప్రాజెక్టు ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది
- నా ఇల్లు నేను కట్టుకుంటే పక్కోడికి ఏం ఇబ్బంది
- ఏపీ తరఫున వాదనలు వినిపించిన ముకుల్ రోహిత్గీ
- మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలన్న సుప్రీం
- విచారణ వచ్చే సోమవారానికి వాయిదా

ఢిల్లీ: గోదావరిలో వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు పెట్టాలని ఏపీ ప్రయత్నిస్తోంద ని సుప్రీంకోర్టులో తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ నిర్మిస్తున్న పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు కేసు విచారణ ఇవాళ ( జనవరి 5) ప్రధాన న్యాయమూర్తి జస్టిస్

వివరాలు 2లో..



# ఓఎన్‌జీసీ బావిలో భారీ బ్లోఅవుట్

: పచ్చని కోనసీమలో బ్లోఅవుట్ ప్రజలను మరోసారి భయభ్రాంతులకు గురి చేసింది. భీకర ధ్వనితో పేలుళ్లు, ఎగసిన మంటలతో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో స్థానికులు ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలోని మోరి-5 డ్రిల్లింగ్ సైటులో సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో గ్యాస్ లీకేజీ ఆరంభమైంది. 12.35 గంటలకల్లా నిప్పు తోడవడంతో 30 మీటర్ల ఎత్తున అగ్నిజ్వాలలు ఎగసిపడ్డాయి. ఇవి కొనసాగుతూనే ఉన్నాయి. ఈ హఠాత్పరిణామంతో

వివరాలు 2లో..

- 30 మీటర్ల ఎత్తున ఎగసిపడుతున్న అగ్నికీలలు
- డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఘటన

# నిండుసభలో " కవిత కంటతడి

- **మొదటి పేజి తరువాయి**

ఆశీర్వదించండి" అని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శాసనమండలిలో సోమవారం కవిత భావోద్వేగంగా మాట్లాడారు.

**అవినీతిపై చెప్పినా పట్టించుకోలేదు**

"తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు.. దిల్లీలో అప్పటి కాంగ్రెస్ అగ్రనేత ఫెర్నాండెజ్‌తో.. కేసీఆర్ సమావేశాన్ని ఏర్పాటు చేయించడంలో నేను కీలకంగా వ్యవహరించా. ఆ మరుసటి రోజే సోనియాగాంధీతో సంప్రదింపులు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ఊపందుకుంది. పార్టీయే పిలిచి నాకు నిజామాబాద్ ఎంపీ టికెట్ ఇచ్చింది. కానీ, తెలంగాణ ఏర్పడ్డ తర్వాత మొదటి బతుకమ్మ పండగ నుంచే నా మీద ఆంక్షలు మొదలయ్యాయి. ధర్నాచౌక్‌ను తీసివేయాలని నిర్ణయిస్తే వ్యతిరేకించాను. రైతులను అక్రమంగా అరెస్టు చేసి బేడీలు వేయడం బాధగా అనిపించింది. అమరజ్యోతి, సచివాలయం, అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు,
కలెక్టరేట్ల నిర్మాణంలో అవినీతి జరిగిన మాట నిజం. సిద్దిపేట, సిరిసిల్లల్లో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయంటే.. అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇసుక దందాల కారణంగా నేరెళ్ల లాంటి దురాగతాలు జరిగాయి. పార్టీలో, ప్రభుత్వంలో జరిగిన అవినీతిని, కొందరి వరుస దురాగతాలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదు. తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని చెప్పినా పట్టించుకోలేదు.
తెరాసను భారాసగా మార్చడాన్నీ నేను ఒప్పుకోలేదు. తెలంగాణలో ఏం సాధించామని జాతీయ పార్టీగా మార్చారు? తెలంగాణ వచ్చాక.. అవినీతి లేని పారదర్శక విధానాన్ని మనం చూడాలనుకున్నాం.
కానీ, అది జరగలేదు. మరోవైపు తెలంగాణను భాజపా పదేపదే మోసం చేసింది. ఒక్క జాతీయ ప్రాజెక్టునూ రాష్ట్రానికి ఇవ్వలేదు. కేసీఆర్‌పై కోపంతో నన్ను జైల్లో పెట్టారు. ఈడీ, సీబీఐలతో మూడేళ్లు నేనే పోరాటం చేశా. హరీశ్‌రావు పేరు చెప్పిన రెండు గంటల్లో నన్ను సస్పెండ్ చేశారు. అన్యాయంగా పార్టీ నుంచి వెళ్లగొట్టారు. భారాస చేసిన తప్పులనే కాంగ్రెస్ చేస్తోంది" అని కవిత పేర్కొన్నారు. తన రాజీనామాను ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కవిత కోరగా.. భావోద్వేగాలతో తీసుకున్న నిర్ణయంపై పునరాలోచన చేయాలని ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచించారు.

# ఓఎన్‌జీసీ బావిలో భారీ బ్లోఅవుట్

- **మొదటి పేజి తరువాయి**

సమీపంలోని ఇరుసుమండ, లక్కవరం గ్రామస్థులు తల్లడిల్లిపోయారు.

**గ్యాస్ పీడన స్థాయి అంచనా తప్పి**

ఇరుసుమండ సమీపంలోని మోరి-5 సైటులో 1993లో గ్యాస్, చమురు నిక్షేపాల వెలికితీత ప్రారంభమైంది. తర్వాత కాలంలో ఈ బావిలో నిక్షేపాల పీడన స్థాయి తగ్గిపోయి నీరు ఎక్కువగా వచ్చింది. ఇందులో నిక్షేపాల వెలికితీతకు 2024లో డీప్ ఇండస్ట్రీ లిమిటెడ్ కంపెనీకి లీజుకు అప్పగించారు. తాజాగా 2,700 మీటర్ల లోపల కొత్త జోన్‌లోకి వెళ్లేటప్పుడు లాగింగ్ టూల్ టెస్టింగ్ ద్వారా బాంబింగ్ ప్రక్రియ నిర్వహించారు. సోమవారం అనూహ్యంగా 2,500 పీడన స్థాయి(పీఎస్‌ఐ)లో గ్యాస్ బయటకు రాగా నియంత్రించేందుకు కెమికల్ మడ్ పంపింగ్ ప్రక్రియ చేపట్టారు. పీడన స్థాయి విపరీతంగా ఉండటం, మడ్ పంపింగ్ అదుపు చేయకపోవడంతో గ్యాస్ భారీగా ఎగజిమ్మింది. బ్లోఅవుట్ ప్రివెంటర్(బీవోపీ)ను నియంత్రించే స్థాయిని మించి అది బయటకు రావడంతో సిబ్బంది వెంటనే అక్కడినుంచి బయటకువచ్చేశారు. బీవోపీ వద్ద రాపిడికి అగ్నికీలలు, రెండు సార్లు పేలుళ్లు తోడవడంతో ఒక్కసారిగా ఆ ప్రాంతం భగ్గుమంది. గ్యాస్‌తో పాటు మంటలు ఒకేసారి వ్యాపించి ఉంటే అక్కడ పనిచేస్తున్న వారికి ప్రాణనష్టం జరిగేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**సురక్షిత ప్రాంతాలకు తరలింపు**

ఓఎన్‌జీసీ బావి నుంచి గ్యాస్ భారీగా లీకైనప్పుడే అధికారులు అప్రమత్తమయ్యారు. 2100 మంది జనాభా కలిగిన ఇరుసుమండ గ్రామానికి హెచ్చరికలు జారీ చేశారు. ఇళ్లను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అక్కడి పాఠశాలలు మూసివేశారు. లక్కవరంలో మూడుచోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి భోజన వసతి కల్పించారు. కలెక్టర్ ఆర్.మహేశ్‌కుమార్, ఎస్పీ రాహుల్‌మీనా, ఎంపీ గంటి హరీష్‌మాథూర్, ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, తెదేపా రాజోలు నియోజకవర్గం ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య.. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. రాత్రి 10 గంటల వరకు కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలానికి సమీపంలోనే ఉండి సహాయక కార్యక్రమాలను పర్యవేక్షించారు.

**నష్టం రూ.వందల కోట్లలోనే..**

ఇరుసుమండ బ్లోఅవుట్ నష్టం రూ.వందల కోట్లలో ఉండొచ్చని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అగ్నికీలల్లో రిగ్, అందులోని లాగింగ్ టూల్, భారీ వాహనాలు కాలి బూడిదయ్యాయి. అవన్నీ డీప్ ఇండస్ట్రీస్‌కు చెందినవే. ఎగసిపడే అగ్ని కీలలతో సమీపంలో సుమారు 500 వరకు కొబ్బరి చెట్లు కాలిపోయాయని.. పంటలు, ఆక్వా సాగుకు భారీగానే నష్టం వాటిల్లినట్లు స్థానికులు చెబుతున్నారు. మంటలు అదుపులోకి వచ్చిన తర్వాతే నష్టంపై స్పష్టత రానుంది.

**ఇప్పటికిప్పుడు నియంత్రణ కష్టమే..**

గ్యాస్ బావి నుంచి మధ్యాహ్నం ఎగసిపడిన అగ్నికీలలు రాత్రి వరకు కొనసాగుతూనే ఉన్నాయి. బావిలో గ్యాస్ పీడన స్థాయి తగ్గే వరకు మంటలను అదుపు చేయడం కష్టమేనని అధికార వర్గాలంటున్నాయి. దీనికి ఎన్నిరోజులు పడుతుందన్నది స్పష్టత రావాల్సి ఉంది.

**20 నుంచి 40 వేల క్యూబిక్ మీటర్ల గ్యాస్ నిల్వాలున్నాయ్**

'బ్లోఅవుట్ నేపథ్యంలో అందులో గ్యాస్ నిల్వలు 20-40 వేల క్యూబిక్ మీటర్ల వరకు ఉండవచ్చని సంబంధిత అధికారులు అంచనా వేశారు. 24 గంటల్లోగా మంటలు అదుపులోకి రాకపోతే బావి మూత(వెల్‌క్యాప్) ద్వారా అరికట్టేందుకు సంబంధిత బృందాలు చర్యలకు సిద్ధమవుతాయి. మంటలను ఆర్పేందుకు దగ్గరలో ఉన్న గూడపల్లి-1 కాలువ నుంచి నీటిని మళ్లించేందుకు గుర్తించాం. బ్లోఅవుట్ నియంత్రణలో భాగంగా ఓఎన్‌జీసీకి అన్నివిధాలా సహకారమందిస్తున్నాం. అవసరమైన అన్ని రక్షణ చర్యలు తీసుకుంటున్నాం' అని కలెక్టర్ మహేశ్‌కుమార్ తెలిపారు.

**పరుగులు పెడుతున్న అగ్నిమాపక, ఓఎన్‌జీసీ సిబ్బంది, పోలీసులు**

ఇరుసమండలో బ్లోఅవుట్ సమాచారం తెలిసిన వెంటనే ఓఎన్‌జీసీతో పాటు అగ్నిమాపకశాఖ అప్రమత్తమయ్యాయి. మంటలు అదుపు చేయడానికి, స్థానికంగా రక్షణ చర్యలకు అగ్నిమాపకశాఖ రెండు అడ్వాన్స్‌డ్ వాటర్ టెండర్లతో సహా మరో నాలుగు అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచింది. 8 మంది అధికారులతో కూడిన 50 మంది సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఓఎన్‌జీసీ కూడా అడ్వాన్స్‌డ్ వాటర్ టెండర్, మల్టీపర్పస్ వాటర్ టెండర్, మరో వాహనంతో 20 మంది అధికారులు, 60 మంది ఫైర్ సిబ్బందిని బ్లోఅవుట్ ప్రాంతానికి పంపించింది. వారికి అదనంగా మరో 20 మంది ఇంజినీర్లను నరసాపురం యూనిట్ నుంచి పంపించింది. వీరంతా ఘటనా స్థలంలో ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించి ఉన్నతాధికారులతో చర్చిస్తున్నారు.

**50 డిగ్రీల పైనే వేడి..**

బ్లోఅవుట్ ప్రాంతం నుంచి అర కిలోమీటరు వరకు 50 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎప్పుడూ చల్లగా ఉండే కోనసీమ ఒక్కసారిగా వేడి గాలులతో నిండిపోయింది. ప్రమాదం చోటుచేసుకున్న వెంటనే సమీప గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేసి అప్రమత్తం చేశారు.

**విదేశీ నిపుణుల సాయం**

ఇరుసుమండలోని మోరి-5 డ్రిల్లింగ్ బావిలో పరిస్థితిని నియంత్రించేందుకు విపత్తు నిర్వహణ బృందాలను రంగంలోకి దింపినట్లు ఓఎన్‌జీసీ ఉన్నతాధికారులు దిల్లీ నుంచి ఓ ప్రకటనలో తెలిపారు. దేశీయంగా, అంతర్జాతీయంగా అనుభవం ఉన్న నిపుణులతో సమన్వయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరినీ అక్కడకు రానీయకుండా శీతలీకరణ కార్యకలాపాలు చేపట్టామని వివరించారు.

**ప్రమాదంపై ముఖ్యమంత్రి ఆరా**

గ్యాస్ లీకేజీ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో సీఎం మాట్లాడారు.

సమీప గ్రామాలకు ఎలాంటి ఇబ్బందీ తలెత్తకుండా చూడాలని, సురక్షిత ప్రాంతాలకు ప్రజలను తరలించాలని ఆదేశించారు. మంటలను వెంటనే అదుపులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు, ఓఎన్‌జీసీ ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలన్నారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు.

**ప్రజలకు నష్టం లేకుండా చర్యలు: పవన్**

: ప్రజలకు ఎలాంటి నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆర్.మహేశ్‌కుమార్, ఎమ్మెల్యే దేవవరప్రసాద్‌లతో మాట్లాడి ప్రమాద తీవ్రత, సహాయక చర్యలపై ఆరా తీశారు. ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు, సామాజిక మాధ్యమాల్లో వదంతులు రాకుండా కట్టడి చేయాలని, కొబ్బరి తోటల్లోకి మంటలు వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకోవాలని పవన్‌కల్యాణ్ సూచించారు. సహాయక శిబిరాల్లో మందులు ఉంచాలని, అందరికీ దుప్పట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు.

# కలిసి ఎదుగుదాం

- **మొదటి పేజి తరువాయి**

ఎలా సహకరించుకోవాలో దిశానిర్దేశం చేశారు. 'హిందీ తర్వాత రెండు రాష్ట్రాలు ఉన్నది తెలుగువారికే. రెండు రాష్ట్రాలున్నా తెలుగే మనకు మాతృభాష. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లగలం. సాగర్ (కృష్ణా) జలాలు ఉపయోగించుకోవాలని, అటు ఎస్‌ఎల్‌బీసీ, ఇటు ఎస్‌ఆర్‌బీసీ నిర్మాణం చేపట్టి సాగునీటికి దారి చూపిన నాయకుడు ఎన్టీఆర్. ఆ తర్వాత కల్వకుర్తి, ఏఎంఆర్ ఎత్తిపోతల, నెట్టెంపాడు పథకాలు, తెలంగాణలో కృష్ణా నదిపై ప్రాజెక్టులు పూర్తి చేశా. కృష్ణా డెల్టాలో ఆధునికీకరణ చేపట్టి 20 టీఎంసీల నీళ్లు పొదుపు చేసి, వాటిని తెలంగాణకు కేటాయించి బీమా ఎత్తిపోతల పథకం పూర్తి చేశాం. గోదావరిపై తెలంగాణలో గుత్ప, అలీసాగర్, దేవాదుల.. ఆంధ్రప్రదేశ్‌లో పుష్కర, చాగల్నాడు, తాడిపూడి ఎత్తిపోతల పథకాలు నిర్మించాం. 2014లో పట్టిసీమ ఎత్తిపోతలతో కృష్ణా డెల్టాకు నీళ్లు తెచ్చాం. విభజన తర్వాత హైదరాబాద్ తెలంగాణకు వెళ్తే.. ఏపీకి అమరావతి, పోలవరం కట్టుకుంటున్నాం. అమరావతిని ఈ రోజు ప్రజారాజధానిగా మారుస్తాం. ప్రపంచానికే ఒక నమూనాగా తయారు చేద్దాం' అన్నారు.

**ఐకమత్యమే బలం కావాలి**

'కిందటి ఏడాది కృష్ణా, గోదావరి నదుల నుంచి 6,282 టీఎంసీలు సముద్రంలో కలిసిపోయాయి. గోదావరిలో పుష్కలంగా నీళ్లున్నాయి. తెలంగాణ రాష్ట్రం వాటిని వాడుకుంటే మేమెప్పుడూ అడ్డుచెప్పలేదు. విభజన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినప్పుడూ కాదనలేదు. గోదావరిపై ఎన్ని ప్రాజెక్టులు కట్టినా పర్వాలేదు, మన రాష్ట్రానికీ నీళ్లు వస్తాయని ముందుకెళ్లా. గడిచిన 40 సంవత్సరాల్లో ఏటా 3,000 టీఎంసీల నీళ్లు గోదావరి నుంచి సముద్రంలోకి వెళ్లిపోయాయి. పోలవరం పూర్తవుతుంది. కృష్ణా, గోదావరి అనుసంధానం జరుగుతుంది. ఉన్న నీటివనరులను పూర్తిగా వినియోగించుకోని దేశం మనదే. దేశంలో నీటి సమస్య పూర్తిగా పరిష్కారం కావాలనేది నా అభీష్టం. ఇందుకోసం నదుల అనుసంధానం జరగాలని.. గంగా, కావేరి నదులు కలవాలని ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నా. ఏపీలో నదులన్నీ కలపాలి. తెలంగాణలో గోదావరి నీళ్లు అవసరమైనన్ని వాడుకోవాలి. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు- ఐకమత్యం అవసరం. ఒకరినొకరు అర్థం చేసుకుని కలిసి ముందుకెళ్లాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

**2047 నాటికి మనది నం.1 జాతి కావాలి**

నా జీవితాశయం ఒక్కటే. నీటి విషయంలో, ఇతరత్రా అంశాల్లో తెలుగువారంతా కలిసి ఉండాలి. ప్రపంచంలో ఎక్కడున్నా మనకు గుర్తింపు తెలుగు భాష ఒక్కటే. ఆ భాష ముందుకెళ్లాలంటే..
ప్రపంచంలో తెలుగుజాతి నంబర్ వన్ కావాలంటే మనకు ఐకమత్యం అవసరం. తెలుగువారికే రెండు రాష్ట్రాలు ఉండటం మనకు గౌరవం. దాన్ని తదుపరి స్థాయికి తీసుకువెళ్లాలి. ఇజ్రాయెల్‌లో యూదులు కోటి మంది కూడా లేకపోయినా ప్రపంచంలోనే శక్తిమంతమైన వారిగా ఉన్నారు. 2047 నాటికి వారిని కూడా అధిగమించి తెలుగుజాతి నంబర్ వన్ కావాలనేది నా లక్ష్యం' అని చంద్రబాబు అన్నారు.

## పోలవరం- నల్లమల సాగర్ కు మేం వ్యతిరేకం.. అంతర్రాష్ట్ర నిబంధనలకు విరుద్ధమన్న మంత్రి

- **మొదటి పేజి తరువాయి**

ఇంటర్ స్టేట్ రూల్ నకు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. ఇవాళ ( జనవరి 5) ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. పోలవరం నల్ల మల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. ఆ రోజు విచారణకు తాను కూడా ప్రత్యక్ష్యంగా హాజరవుతానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకం ఆగిపోయి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చెప్పలేదన్నారు. కేసీఆర్ హయాంలో పాలమూరు రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహెట్టినుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం చేశారని ఆరోపించారు.

## బంగ్లాదేశ్‌లో మరో హిందువు దారుణ హత్య..

- **మొదటి పేజి తరువాయి**

కుమారుడు రాణా ప్రతాప్ రెండేళ్లుగా కోపాలియా బజార్‌లో ఐస్ ఫ్యాక్టరీ నడుపుతున్నాడు. సోమవారం సాయంత్రం.. కొంతమంది అతనిని ఐస్ ఫ్యాక్టరీ నుంచి బయటకు పిలిచి, ఒక సందులోకి తీసుకెళ్లి కాల్చి చంపేశారు. ప్రత్యక్ష సాక్షి రిపాన్ హొస్సేన్ ఈ ఘటనపై స్పందిస్తూ.. దాడి చేసిన వ్యక్తులు బైక్‌పై వచ్చారని చెప్పాడు. దాడి చేసిన వారు ప్రతాప్‌శ్రీతో వాగ్వాదం చేసుకున్నారని, అతని తలపై అనేక రౌండ్ల కాల్పులు జరిపి పారిపోయారని ఆయన చెప్పాడు. ప్రతాప్ శరీరం పక్కన ఏడు బుల్లెట్ కేసింగ్‌శ్రీలు దొరికాయి. నరైల్ జిల్లాలో ప్రచురితమయ్యే బిడి ఖోబోర్ అనే దినపత్రికకు రాణా ప్రతాప్ తాత్కాలిక ఎడిటర్‌గా కూడా పనిచేశాడు. "రాణా ప్రతాప్ మా యాక్టింగ్ ఎడిటర్. ఒకప్పుడు అతనిపై కేసులు ఉన్నప్పటికీ, వాటన్నింటిలోనూ అతను నిర్దోషిగా విడుదలయ్యాడు. ఈ హత్యకు దారితీసిన విషయం నేను చెప్పలేను" అని ఆ వార్తాపత్రిక వార్తా సంపాదకుడు అబుల్ కాషెం అన్నారు.

## వరద జలాల పేరుతో అసలుకు ఎసరు..

- **మొదటి పేజి తరువాయి**


సూర్యకాంత్ నేతృత్వం లోని ధర్మాసనం ఎదుట జరిగింది.
తెలంగాణ తరపున సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. నల్లమల సాగర్ ద్వారా గోదావరి జలాల్లో అవార్డు ప్రకారం కేటాయించిన 480 టీఎంసీలకు మించి వాడుకునేందుకు ఏపీ ప్రయత్నిస్తోందన్నారు. వరద జలాల పేరుతో నీటిని తరలించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 200 టీఎంసీలు తరలించేందుకు ఏపీ ప్రయత్నిస్తు న్నదని చెప్పారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమని, అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. వరద జలాలు అనేది ఎక్కడా లేదని అన్నారు. ముఖ్యంగా గోదావరి నదిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నీటి వాటాకు ఈ ప్రాజెక్టు వల్ల ముప్పు పొంచి ఉందన్నారు. కేంద్ర జల సంఘం ఇచ్చిన ఆదేశాలను కూడా ఏపీ పట్టించుకోవడం లేదు అని సింఘ్వీ వాదించారు. ఈ ప్రాజెక్టుపై తక్షణమే స్టే ఇవ్వాలని కోరారు. ఏపీ తరఫున ముకుల్ రోహిత్గీ వాదనలు వినిపిస్తూ.. ఈ ప్రాజెక్టు ఇంకాప్రాథమిక దశలోనే ఉందని, కేవలం డీపీఆర్, సర్వేల కోసం మాత్రమే టెండర్లు పిలుస్తున్నా మని ఆయన స్పష్టం చేశారు. నా ఇల్లు నేను కట్టుకుంటే పక్కవారికి అభ్యంతరం ఏంటీ అనే ఆసక్తికరమైన ఉదాహరణతో రోహత్గి తన వాదన వినిపించారు. రాయలసీమ వంటి కరవు ప్రాంతాలకు నీటిని అందించడమే తమ లక్ష్యమని ఇందులో ఎలాంటి ఉల్లంఘనలు లేవని స్పష్టం చేశారు. సముద్రంలోకి వృథాగా పోతున్న జలాలను వాడుకోవడమే తమ ఉద్దేశమని తెలిపారు. ఇరు వర్గాల వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశాలను పరిశీలించాలని సూచిస్తూ తదుపరి విచారణ ను వచ్చే సోమవారానికి వాయిదా వేశారు.

## బంగ్లాదేశ్‌లో మరో దారుణం.. హిందూ మహిళపై అత్యాచారం, జుట్టు కత్తిరింపు

**కలిగంజ్‌లో హిందూ వితంతు మహిళపై ఇద్దరు అత్యాచారం**

**డబ్బులు అడిగితే నిరాకరించడంతో జుట్టు కత్తిరింపు**

**ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు**




బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా మరో దారుణం చోటుచేసుకుంది. ఓ వితంతు హిందూ మహిళపై ఇద్దరు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడి, అనంతరం ఆమె జుట్టు కత్తిరించిన ఘటన కలకలం రేపుతోంది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. కలిగంజ్‌లో బాధిత మహిళ రెండున్నరేళ్ల క్రితం షహీన్, అతని తమ్ముడి వద్ద కొంత భూమిని, ఇంటిని కొనుగోలు చేసింది. అప్పటి నుంచి షహీన్ ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురిచేస్తున్నాడు. శనివారం సాయంత్రం షహీన్, అతని స్నేహితుడు హసన్ ఆమె ఇంట్లోకి చొరబడి అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం వారు ఆమెను డబ్బులు డిమాండ్ చేశారు. ఆమె నిరాకరించడంతో చెట్టుకు కట్టేసి జుట్టు కత్తిరించారు. నిందితులు ఈ ఉదంతాన్ని వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. బాధితురాలు స్పృహ కోల్పోవడంతో స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. కోలుకున్న అనంతరం ఆమె ఇద్దరిపై ఫిర్యాదు చేసింది. ఆసుపత్రిలో బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించామని, నిందితులపై తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## ఐ న్యూస్ 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మి...





**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలంప్రజలకు నిరంతరం వార్తలను చేరవేస్తున్న
ఐ న్యూస్ (× చీవషం) రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మి జూలూరుపాడు ఎస్సై భాదవత్ రవి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ: ఐ న్యూస్ యాజమాన్యానికి , మరియు వీక్షకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతు ప్రత్యేకంగా ఐ న్యూస్ రిపోర్టర్ తంబర్ల పుల్లారావు ని అభినందించారు.. బాధ్యతాయుతమైన జర్నలిజంతో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని, భవిష్యత్తులో ఐ న్యూస్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు మీడియా మిత్రులు సీకే న్యూస్ వైరా నియోజకవర్గ రిపోర్టర్ బాదావత్ హాథిరాం నాయక్ కొలిపాక చంద్రశేఖర్ వార్త రిపోర్టర్ బాపట్ల మురళి మన తెలంగాణ రిపోర్టర్ మోదుగు ప్రభాకర్ ఆంధ్రప్రభ రిపోర్టర్ గుండా సత్యనారాయణ నమస్తే తెలంగాణ రిపోర్టర్ ఇషికల రమేష్ తెలుగు వెలుగు రిపోర్టర్ మోదుగు ఆదం నవభూమి రిపోర్టర్ చాపలమడుగు నరసింహారావు ప్రజా పక్షం రిపోర్టర్ కృష్ణ ప్రసాద్ నవ తెలంగాణ రిపోర్టర్ సంఘం నాగరాజు క్యూ న్యూస్ రిపోర్టర్ ఇడుపుల రాజు ప్రజాకోట రిపోర్టర్ ఎస్కే జానీ హెచ్ఎంటీవీ రిపోర్టర్ ఎస్ కే సిద్దిక్ సూర్య రిపోర్టర్ కల్లూరి ప్రవీణ్ బీసీఎన్ రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ వందేళ్ల ఉత్సావాలను జయప్రదం చేయండి

- ఈ నెల 7న జూలూరుపాడు రానున్న జిల్లా ప్రచారజాతాకు
- ఘనస్వాగతం పలకండి
- గడప గడప నుంచి ఖమ్మం సభకు తరలించాలి
- సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు



**సికే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరామ్ నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంసీపీఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభ విజయవంతం కోసం సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా సారధ్యంలో ఈ నెల మూడో తేదీన చర్లలో ప్రారంభమైన జాత ఏడవ తేదీన జూలూరుపాడు చేరుకుంటుందని సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, తెలిపారు సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్రభాగాన నిలిచి అనేక త్యాగాలు చేసిన పార్టీ సీపీఐ మాత్రమే, కార్మిక విద్యార్థి రైతు మహిళా వ్యవసాయ కార్మిక యువజన, అనేక ప్రజా సంఘాల నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటలు నిర్వహించారు ఈ దశాబ్ద కాలంలో దేశ సమైక్యత కోసం ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఎన్నో త్యాగాలు ఎంతోమంది అమరవీరుల రక్తార్పణంతో ప్రజల కోసం పోరాటలు నిర్వహించారు , తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాలలో భూస్వాముల దొరల ఆగడాల నుంచి ప్రజల విముక్తి కల్పించి భూమిలేని పేదలకు పది లక్షల ఎకరాల భూమిని పంచిన మహత్తర చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు దేశం స్వతంత్రం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిర్వహించిన పోరాటాలను త్యాగాలను నేటి యువతరానికి గుర్తు చేస్తూ ఈనెల 7న మూడు గంటలకు జూలూరుపాడుకు ఈ జాత చేరుకుంటుందని జూలూరుపాడు మండల కేంద్రంలో నిర్వహించే సభను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి, ఎస్కే నాగుల్ మీరా సీపీఐ నాయకులు ఎల్లంకి మధు సిరిపురపు వెంకటేశ్వర్లు వల్ల మల్ల సామేలు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాస రోశయ్య, దేవినేని రాము చలగొండ్ల సతీష్, యల మద్దిసాయి కృష్ణ౼ాళ్ఖీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు


## గ్రామపంచాయతీ కార్మికులపై ప్రజాప్రతినిధుల అధికారుల వేధింపులు ఆపాలి:-CITU.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 5.** గ్రామాలలోనూతనంగా గెలిచినటువంటి ప్రజాప్రతితులు గ్రామపంచాయతీలో గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులపై ఇలాంటి సమస్యలు లేకున్నా వారిపై కక్ష సాధింపు పాల్గొనడం కరెక్ట్ కాదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అన్నారు. సోమవారం రోజున
వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవోకు వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ:- గ్రామపంచాయతీలో కొత్త పాలక వర్గాలు వచ్చిననెల రోజు లు గడువక ముందే వారిపై వేదిపు లు ప్రారంభించారు ఇది సరైంది కాదు.
గ్రామ వారిపై వేదిపు లు మరిచిపోయి వారి జీవనోపాధి గురించి ఆలోచించాలని వారిని కోరారు.గ్రామ పంచాయతీ కార్మికులు సరిగ్గా పనిచేస్తనే సర్పంచ్ ల కు మంచి పేరు ఉశీట్టుదనికోరారు.



గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేసి, వారిపై రాజకీయ వేదిపులు ఆపాలని ప్రజా ప్రతిధులు ను, అధికారులు ను కోరారు.
ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ &వర్కర్స్ యూనియన్ మండలఅధ్యక్షులు -కార్యదర్శి కొండే. నర్సింహా, ఉక్కుర్తి. రాములు, అంజయ్య, తాళ్ల. సత్తయ్య, బోడ. వెంకటేష్,స్వామి, లలిత, రేణుక, పావురాలు శ్రీను, రామ్మూర్తి,, శంకర్, శ్రీరాములు, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ‘అందరివాడు‘ కు ఆత్మీయ సన్మానం



- ఆర్యవైశ్య మహాసభ వేదికగా సేవా సంకల్పం
- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తికి సత్కారం

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి 6:** ఖమ్మం గుట్టల బజార్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం ప్రాంగణంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం, అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి ఆర్యవైశ్య సమాజానికి చెందిన నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావడంతో సభకు విశేష ప్రాధాన్యత లభించింది. ఐక్యతే బలమనే భావన సమావేశమంతా ప్రతిధ్వనించింది.
సమావేశంలో ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయతీ ఆర్యవైశ్య చైర్మన్లు, వార్డు సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్, జూబ్లీ క్లబ్, వివిధ దేవాలయాల పాలకవర్గాలకు ఎన్నికైన ఆర్యవైశ్య ప్రతినిధులను వేదికపై ఘనంగా సత్కరించారు. బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ప్రయోజనాలకంటే సమాజ హితానికే ప్రాధాన్యం ఇవ్వాలని, సమిష్టి కృషితోనే ఆర్యవైశ్య సమాజానికి గౌరవం పెరుగుతుందని వక్తలు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్ । హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తిను ఆహ్వానించి, ‘అందరి వాడు‘ గా గుర్తింపు పొందిన ఆయనను సభ వేదికపై ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. నిష్పక్షపాత జర్నలిజంతో ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి స్వరంగా నిలుస్తున్న ఆయన సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. బాధ్యతాయుతమైన మీడియా ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు.
అనంతరం ఆర్యవైశ్య మహాసభ భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చలు జరిపారు. సేవా కార్యక్రమాల విస్తరణ, యువతను సంఘ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయడం, సాంస్కృతిక విలువల పరిరక్షణ, దేవాలయాల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటూ సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగాలని తీర్మానించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## 7.4 కేజీల గంజాయి పట్టివేత..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 05,** ఒరిస్సా నుంచి పాల్వంచకు బెంక్‌పై తీసుక వస్తున్న 7.4 కేజీల గంజాయిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ సోమవారం పట్టుకున్నారు. పాల్వంచ పట్టణ శివారు కేశవాపురం పంచాయతీ కార్యాలయం ఎదురుగా రోడ్డు పై ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ ఎస్సై శ్రీహరి రావు సిబ్బంది తనిఖీలు చేపట్టారు. నిందితుల నుంచి 7.4 కేజీల గంజాయి తో పాటు బెంక్ ను మూడు సెల్ ఫోన్లను ముగ్గురు వ్యక్తులను పాల్వంచ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ కేసులో గొల్లపల్లి చిరాకుపల్లి కి చెందిన సాంబశివ రావు, భూక్య శ్రీహరి, పోతుల చిన్న లను అరెస్టు చేసి స్టేషన్‌లో అప్పగించారు.గంజాయిని పట్టుకున్న టీమ్‌ను ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్థన్ రావు, అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్, ఏఈఎస్ తిరుపతి అభినందించారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 3.50 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు.

## సీఎం కప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 05,** సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణపై క్లస్టర్ ఇన్చార్జిలు , ఎంఈఓ లు , డీఈవో , డిపిఓ సంబంధిత శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించడమే సీఎం కప్ క్రీడా పోటీల ప్రధాన లక్ష్యమని తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలు ఐదు దశలుగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.
గ్రామ పంచాయతీ స్థాయి పోటీలు ఈ నెల 17 నుండి 22 వరకు, మండల స్థాయి పోటీలు ఈ నెల 28 నుండి 31 వరకు, నియోజకవర్గ స్థాయి పోటీలు ఫిబ్రవరి 3 నుండి 7 వరకు, జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 10 నుండి 14 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నాలుగు దశల పోటీల్లో గెలుపొందిన విజేతలు రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనే అర్హత పొందుతారని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఫిబ్రవరి 19 నుండి 26 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు వివరించారు.
గ్రామస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణ కోసం జిల్లాను 77 క్లస్టర్లుగా విభజించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామీణ స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పోటీలు సక్రమంగా నిర్వహించేందుకు ఎంఈఓలు, సీఆర్పీలు, పంచాయతీ సెక్రటరీలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసుకుని క్రీడలను విజయవంతం చేయాలని సూచించారు.
నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ క్రీడలతో పాటు ఫుట్‌బాల్ పోటీలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా స్థాయిలో వివిధ రకాలైన మొత్తం 21 క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో సీఎం కప్ క్రీడా పోటీలపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని, క్రీడల్లో పాల్గొనదలచిన వారు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేలా అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్రీడాకారులు తమ వివరాలను అధికారిక వెబ్‌సైట్ (య్స్త్ర్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ/ఎఎఎబజూ) లేదా ‘సీఎం కప్’ మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి ప్రభుత్వం సర్టిఫికేట్లు అందజేస్తుందని అన్నారు.
పోటీల నిర్వహణకు అవసరమైన మైదానాలను సిద్ధం చేయాలని, ప్రతి గ్రామంలో కనీసం రెండు మైదానాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక మైదానాన్ని బాలుర పోటీలకు, మరో మైదానాన్ని బాలికల పోటీలకు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
గ్రామ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయికి, మండల స్థాయి నుంచి గెలుపొందిన వారు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి, అనంతరం రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు. సీఎం కప్ క్రీడా పోటీల్లో విద్యార్థులు, యువకులతో పాటు అన్ని వయసుల క్రీడాకారులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని క్రీడా ప్రియులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.

## ఆరూరు హెల్త్ సెంటర్ లో కంప్యూటర్ టాబు కొనుటకు ఆర్థిక సహాయం అందజేత.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 5.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని.
అరూరు గ్రామంలో అరూర్ 8వ వార్డు నెంబర్ క్యాదరి నరేష్ ఔ% మనీషా కంప్యూటర్ టాబ్ కొనుకోడానికి 10000తీం ఇచ్చారు. వారికి అరూర్౼ాూవీ సెంటర్ తరుపున ధన్యవాదములు తెలిపిన శోభ మేడం హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది డాక్టర్లు ఆశా వర్కర్లు.

## ఘనంగా అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్ 53వ జయంతి వేడుకలు...

అన్నదానం నిర్వహించిన మిత్రులు...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 05,** భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాల సహజ సౌందర్యాన్ని తన కెమెరాలో బంధించి, ప్రపంచానికి పరిచయం చేసిన అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్ 53వ జయంతి సందర్భంగా ఆయన మిత్రులు భద్రాచలంలోని స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో కొనసాగుతున్న “వీల్స్ ఆన్ ఫ్రీ మీల్స్” సేవా కార్యక్రమంలో భాగంగా ఈ అన్నదానం కార్యక్రమాన్ని వీరి సహాయ సహకారాలతో ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా వందలాది నిరుపేదలు, ప్రయాణికులు భోజనం స్వీకరించి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.
అనంతరం మిత్రులు జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రంజిత్ నాయక్ భూక్యా, కొప్పుల మురళి మాట్లాడుతూ తమ మిత్రుడు క్లాసిక్ షరీఫ్ అకాలమృతి చెందడం తమకు తీరని లోటుగా మారిందని, ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. షరీఫ్ జీవితం కళకే కాదు, మానవ సేవకూ అంకితమైందని గుర్తు చేస్తూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవలో ముందుండేందుకు కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షుడు కమల రాజశేఖర్, కార్యదర్శి సిద్ధారెడ్డి, క్లబ్ సభ్యులు భీమవరపు వెంకట్ రెడ్డి, బాలానర్స రెడ్డి, డా. కృష్ణ ప్రసాద్, జిందా, మమతా, సంతోష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులు సైబర్ మోసాల బారిన పడకూడదు : ఎస్సై వీరేంద్ర....



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :చింతకాని : విద్యార్థులు సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని చింతకాని మండలం సబ్ ఇన్స్పెక్టర్ వీరేంద్ర సూచించారు. తిరుమలాపురంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో నాగులవంచ కళాశాల వాలంటీర్లకు సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వీరేంద్ర మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ల ద్వారా అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకొని మోసాలకు గురవుతున్నారని తెలిపారు. తెలియని నెంబర్ ల నుంచి వచ్చే కాల్స్ ను తిరస్కరించాలని, బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి ఓటిపి లేదా వ్యక్తిగత వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దని హెచ్చరించారు. అలాంటి సమాచారం ఇవ్వడం వల్ల బ్యాంకు ఖాతాల్లోని డబ్బు ఆన్లైన్ ద్వారా దుర్వినియోగం చేసే అవకాశం ఉందని వివరించారు. అదేవిధంగా ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్స్ కు దూరంగా ఉండాలని, ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు జి. మల్లయ్య, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

- పొట్టకూటి కోసం వెళ్లిన వారికి చేదు అనుభవం



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అశ్వరావుపేట ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 05,**పొట్ట కుట్టి కోసం వలస వెళ్లిన ఆ కుటుంబానికి చేదు అనుభవం ఎదురయింది. ఉన్న ఊరిలో ఉపాధి అవకాశాలు దొరక ఇల్లు కట్టడమే కష్టంగా మారిన ఆ కుటుంబం పని వెతుక్కుని వేరే ప్రాంతానికి వెళ్తే అక్కడ అనుకోని సంఘటన జరిగి ఇప్పుడు నాన్న ఇబ్బందులు పడుతున్నారు. పూట గడవడమే కష్టంగా మారిన ఆ కుటుంబం పై తమ కుమార్తె ఆసుపత్రి ఖర్చులకు డబ్బులు లేక సతమత మవుతున్నారు దాతలు ఎవరైనా ముందుకొచ్చి సాయం చేస్తారేమో అనుకొని ఎదురుచూస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం, నందిపాడు గ్రామం ఉపాధి పనుల కోసం దేరంగుల ప్రసాద్ తన కుటుంబంతో కలిసి చీపురుగూడెంకు వ్యవసాయ పనుల నిమిత్తం శుక్రవారం సాయంత్రం వెళ్లారు. తమ ఐదేళ్ల పాప జాను పొరపాటున వేడివేడి నీళ్లలో పడటంతో శరీరంపై బాగా గాయాలయ్యాయి. వెంటనే పాపను కొత్తగూడెంలో చేర్పించగా అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు పంపించారు. ఇల్లు గడవక నానా యాతన పడుతున్న ఆ కుటుంబంపై మోయరాన్ని భారం పడింది. తమ పాప చికిత్స కోసం దాతలు దయార్త్ర హృదయం కలవరు ఆపదలో ఆదుకునే పెద్ద మనసు కలిగిన వారు ఎవరైనా తమకు సాయం చేయకపోతారా అంటూ నిరీక్షిస్తున్నారు. దాతలు ఎవరైనా ఉంటే గొంది అలివేణి -9398227663 నంబర్ కు ఆర్థిక సాయం పంపించాలని వేడుకుంటున్న బాధితులు.

# జిల్లా పెన్షన్స్ సంఘ నాయకుల హౌస్ అరెస్ట్.





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి**
మండలపరిధిలోనినాగులవంచ గ్రామానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటిశాంతయ్యను,పాతర్లపాడు గ్రామానికి చెందినరిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ కంచుమర్తి పుల్లయ్యను వారి ఇళ్ల వద్ద నిద్రలోనే హౌస్ అరెస్టు చేసినారు. జిల్లా పెన్షనర్ సంఘ బాధ్యులైన వారిద్దరిని సోమవారం హైదరాబాదులో జరిగేచలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ఉండేందుకు వారిని అరెస్టు చేయడం జరిగింది. చింతకాని ఎస్సై వీరేంద్ర నాయకత్వంలో చింతకాని పోలీసులు అరెస్టు చేసినారు. వీరి అరెస్టు పట్ల రాష్ట్ర పెన్షనర్ సంఘం కన్వీనర్ కోహెద్ చంద్రమౌళి, కో కన్వీనర్ జయరాం, జిల్లా కన్వీనర్ మారుతి రామారావు, పి. ఆర్. టి. యు, యు.టి.ఎఫ్, ఏ.పీ.టీఎఫ్ సంఘాలు, జిల్లా పెన్షనర్ సంఘాలు ఖండించాయి. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా 39 సంవత్సరాలు కష్టపడి పని చేసినారని ,వారు దాచుకున్నటువంటి గ్రాటివిటీ, కమిటీ షన్, జిపిఎఫ్ ,ఈ ఎల్ ఎన్కాష్ మెంట్ వంటివి ఇవ్వకుండా, దరిదాపురిటైర్మెంట్ 24 నెలలు అయినప్పటికీ ఇంతవరకు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వారు వివరించారు. రిటైర్మెంట్ అయిన మరుసటి రోజునే ఇవ్వవలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ 24 నెలలు గడిచిన ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. 63 సంవత్సరాల వయసులో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే పోలీసుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడకక్కడ అరెస్టు చేయటం మంచి పద్ధతి కాదని వారు తెలిపారు .ఇప్పటికై నా రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఏకకాలంలో విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# తిమ్మినేని పాలెం గ్రామంలో అంగన్వాడి 2 పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేసిన సర్పంచ్ కొమ్ము ప్రభు & ఉప సర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబు.





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తిమ్మినేనిపాలెం గ్రామంలో అంగన్వాడి2 నందు పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేసిన సర్పంచ్ కొమ్ము ప్రభు మరియు ఉపసర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబుసర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లను శాలువాతో సన్మానించిన అంగన్వాడి టీచర్ రాజేశ్వరీ మరియు అంగన్వాడి హెల్పర్ చంద్రమ్మ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దమ్మాలపాటి శ్రీదేవి, 3వవార్డ్ మెంబర్ షేక్ మీరా సాహెబ్, గ్రామ పెద్దలు షేక్ మదర్ సాహెబ్ కూచిపూడి సురేష్ ఆళ్ల మాధవరావు నాదెండ్ల ఇస్రాయిల్ నాదెండ్ల శ్రీను, తెల్ల గొర్ల సత్యనారాయణ, కొమ్ము నరేష్, పోటు ఉపేందర్, నాదెండ్ల శ్రీకాంత్, సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న వైరామాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.

**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాతిరామ్ నాయక్** : ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కారేపల్లి. మండల పరిధిలోని భాగ్యనర్ తండా బొట్రాస్ కుంట వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో గత 41 రోజుల నుండి దీక్ష తీసుకున్న అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇరుముడి కార్యక్రమానికి మాజీ వైర శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీక్ష తీసుకున్న స్వాములు ఎంతో కఠోరంగా భక్తి పూలతో ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గాన్ని ఎంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావురి శ్రీనివాసరావు మండల నాయకులు అజ్మీర వీరన్న, గూగులోత్ సురేష్, స్వాములు భూక్య కిషన్ గురు స్వామి, భూక్యా రాం కిషోర్



స్వామి,గుగులోత్ హారు స్వామి , బానోత్ రాజేష్ స్వామి, ,గుగులోత్ సాయి స్వామి,బానోత్ హున్య స్వామి, మధు స్వామి, కల్యాణ్ స్వామి, బాణోత్ సురేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాధపురం గ్రామంలోని అంగన్వాడీ పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ తాళ్ళూరి స్వప్న



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని సెక్టార్ పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని గ్రామ సర్పంచ్ తాళ్ళూరి స్వప్న ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం లో చదువుతున్న పిల్లలుకు తెలంగాణ ప్రభుత్వం స్కూల్ యూనిఫామ్ ను పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం సర్పంచ్ స్వప్న మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలోని సేవలను వినియోగించవలసిందిగా గర్భిణీలు, బాలింతలు పిల్లల తల్లిదండ్రులకు సూచించినారు.
లిఅనంతరం సర్పంచ్ స్వప్న, ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి, వార్డు సభ్యులు తన్నీరు రమాదేవి, కొత్తపెల్లి నరసమ్మ ను సాల్వాతో సత్కరించారు.
కార్యక్రమంలో...అంగన్వాడీ టీచర్ కాశీమల వెంకమ్మ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, ఆశ వర్కర్ బందెల అరుణ, ఆయా యరమల పద్మ, ప్రీ స్కూల్ తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన విజయ్ కుమార్ కి సన్మానం...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, జనవరి 05,** గత 38 సంవత్సరాల నుండి ఆయుష్ శాఖలో ఉద్యోగం చేస్తున్న బొడ్డు విజయ్ కుమార్ భద్రాచలం ప్రభుత్వ యునాని వైద్యశాల లో ఏంఎన్ ఒ గా సోమవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది విజయ్ కుమార్ ని ఘనంగా సన్మానించారు. పదవి విరమణ పొందిన తరువాత కుటుంబసభ్యులతో సంతోషం గా గడపాలని డాక్టర్ లు కోరారు. ఈ కార్యక్రమం లో డా. వెంకటేశ్వర్లు, డా. లావణ్య, డా. ఉషారాణి, డా. వెన్నెల, ఫార్మాసిస్ట్ వీరయ్య, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ మహేష్ గౌడ్, కొత్తగూడెం పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాపయ్య, యోగ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్‌లో ప్రభుత్వ భూములపై అక్రమ తవ్వకాలు

- చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు.





**సి కె న్యూస్ జనవరి 5 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల ప్రతినిధి కమలాకర్.**ధర్మసాగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ భూములపై అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయంటూ గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ధర్మసాగర్ రిజర్వాయర్ సమీపంలోని 1275 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూముల్లో భారీ వృక్షాలను తొలగించి, అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు.
ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల అక్రమార్కులు యథేచ్ఛగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. ఈ చర్యల వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు భవిష్యత్తులో రిజర్వాయర్‌కు కూడా ప్రమాదం ఏర్పడే అవకాశముందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
అక్రమ తవ్వకాల కారణంగా సహజ వనరులు నాశనం అవుతున్నాయని, వెంటనే సంబంధిత శాఖల ద్వారా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ను కోరారు. అలాగే అక్రమ మట్టి తరలింపును తక్షణమే నిలిపివేసి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ ఫిర్యాదుపై జిల్లా యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకుంటుందా లేదా అనే అంశంపై స్థానికంగా ఆసక్తి నెలకొంది.

# ఝాఖుఖీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మొహీద్ పటేల్ .




**జనవరి (05) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**నారాయణఖేడ్: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఝాఖుఖీ) నూతన సంవత్సరము2026 క్యాలెండర్‌ను నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఝాఖుఖీ నారాయణఖేడ్ అర్బన్ కమిటీ అధ్యక్షులు ఎం.డి. జావీద్, బి. మహేష్ , ప్రధాన కార్యదర్శి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వెనిజుల అధ్యక్షుడు నికోలస్ మథురో, అతని భార్య ను అమెరికా వెంటనే విడుదల చేయాలని

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన

**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలంలోవెనిజుల అధ్యక్షుడు నికోలస్ మథురో, అతని భార్యను అమెరికా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ
సిపిఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ప్లే కార్డులను చేత భూని నిరసన వ్యక్తం చేశార
సోమవారం జూలూరుపాడు మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో వెనిజుల దేశంపై అమెరికా అర్ధరాత్రి పూట యుద్ధం చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్త పాపకోలు లో ఆటో అడ్డ సెంటర్లో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా లిసిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణమాట్లాడుతూ అమెరికా దేశం వెనుకబడ్డ దేశాలపై, అధిక ఖనిజాలు ఉన్న, చమురు సంపద ఉన్న వెనిజులాని ఆక్రమించడం కోసం దాడులను చేస్తూ యుద్ధాలకు పాల్పడుతూ ప్రపంచాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు.సామ్రాజ్యవాద దురాక్రమణలకు వ్యతిరేకంగా
పోరాడాలని పిలుపునిచ్చారు.
వెనిజుల దేశ అధ్యక్షుడు నికోలాస్ మథురో, అతని భార్యను అమెరికా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
సామ్రాజ్యవాద దేశాలు ప్రపంచ ఆధిపత్యానికి చేస్తున్న ప్రయత్నాలకు
వ్యతిరేకంగా ప్రజల పోరాటలకు ముందుకు రావాలని, వెనిజులా దేశానికి అండగ నిలబడదామని కోరారు.
భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా స్పందించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో
టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు, ఎఐయుకెస్ జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ ధర్మ, జిల్లా నాయకులు బైరు వెంకన్న లింగాల వీరభద్రం, మండల నాయకులుకల్తి నాగేశ్వరావు కే.రంజిత్.శివ పాపకోలు ఆటో అడ్డ నాయకు లక్ష్మయ్య గూడెం వెంకటేశ్వర్లు లక్ష్మ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



CK చంద్ర కాంత్ NEWS తెలుగు దినపత్రిక
మంగళవారం | తెలంగాణ
6 జనవరి 2026
cknews@gmail.com

Follow: @cknews

## పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం కార్యకర్త కామ్రేడ్ నెమలికొండ భద్రయ్య చారి మృతి....

- భౌతిక దేహంపై ఎర్ర జండా కప్పి నివాళులర్పించిన ఉప సర్పంచ్ దారెల్లి సురేష్...




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ సిపిఎం కార్యకర్త కామ్రేడ్ నెమలికొండ భద్రయ్య చారి భౌతిక దేహంపై ఉప సర్పంచ్ దారెల్లి సురేష్ ఎర్రజెండా కప్పి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన జీవితాంతం కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి పేదలు,కార్మికులు, రైతుల హక్కుల కోసం అంకితభావంతో పనిచేశారని నాయకులు స్మరించారు. పార్టీ ఉద్యమానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కాటబత్తిని వీరబాబు, సీనియర్ నాయకులు పంగా గోపయ్య, గుగ్గిళ్ళ రామారావు పాల్గొన్నారు. అలాగే టిఆర్ఎస్ నాయకులు సామినేని అప్పారావు, నెమలికొండ దుర్గాచారి, తుమ్మలపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని కామ్రేడ్‌కు చివరి వీడ్కోలు పలికారు.

## మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ఎస్ నాయకులు....



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 5..** వలిగొండ: జనవరి. 05 మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ని వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారి కి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు .

ఈ కార్యక్రమంలో ఇందూరు విద్యాసంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి మరియు దేశబోయిన సూర్యనారాయణ యాదవ్. ఉప సర్పంచ్ కోమల్ల కుమార్. గ్రామశాఖ అధ్యక్షుడు జువ్వగాని సుమన్ గౌడ్. వార్డు మెంబర్లు దేశబోయిన గణేష్. జువ్వగాని మధు కుమార్. మరియు బందారపు ఆంజనేయులు. దుర్గయ్య. చిట్ట బోయిన శ్రీనివాస్. జె సంజీవ. హైమద్. మత్స్యగిరి. పాల్వంచ గణేష్. చక్రపాణి. శ్రీకాంత్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్టు చేసివెనిజులా అధ్యక్షులు మదురో వెంటనే విడుదల చేయాలి..



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 5.** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు)రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి డిమాండ్

అంతర్జాతీయ న్యాయస్థానానికి భిన్నంగా అక్రమంగా అరెస్టు చేసిన వెనిజులా అధ్యక్షులు మదురో వెంటనే విడుదల చేయాలని,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. అంతర్జాతీయంగా న్యాయస్థానాలు ఉన్నాయని వాటికి లోబడి ఎవరైనా ఉండాలని దానికి భిన్నంగా సామ్రాజ్యవాద దోరనులను అవలంబిస్తు స్వేచ్ఛను హరింపజేసే చర్యలను ఖండించాలని ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సామ్రాజ్యవాద చర్యలపై ప్రపంచవ్యాప్తంగా విద్యార్థి, మేధావి, మహిళ, యువజనులు, ప్రపంచ శాంతిని కోరుకునే వారందరూ ఇలాంటి చర్యలకు వ్యతిరేకంగా మద్దతు ప్రకటించాలని వారు కోరారు. ప్రపంచవ్యాప్తంగా పెత్తనం చెలాయిస్తూ ఇరాన్ నుంచి వెనిజుల వరకు అహంకారాన్ని ప్రదర్శిస్తున్న అమెరికా ట్రంప్ విధానాలు ప్రపంచ శాంతికి భంగం చేసేటువంటి చర్యలకు వెంటనే ఆపాలని ఆల్ ఇండియాలో లాయర్స్ యూనియన్ ఐలు డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్క దువ్వ సోమయ్య, బొల్లెపల్లి కుమార్, తడక మోహన్, పాల్వంచ జగ్గయ్య ,ఎండి నేహాల్, సీసా శ్రీనివాస్ ,సూద గాని శ్రీహరి ,చింతల రాజశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్, తదితరులు పాల్గొన్నారు

## ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలుపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నెల రోజుల వ్యవధిలో 75 శాతం విద్యార్థులు వ్యాఖ్యాల పఠన స్థాయికి చేరుకోవాలి
- పిల్లలకు ఫోనెటిక్స్ తో పదాలు చదవడం నేర్పించాలి
- ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -06**
ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలుపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు, హెడ్ మాస్టర్, పాఠశాల సిబ్బందితో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ (జుజ=) రెండవ దశ కార్యక్రమ అమలుపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పిల్లల పఠన సామర్థ్యం పెంపునకు జిల్లాలో వినూత్నంగా చేపట్టిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం మొదటి దశ మంచి ఫలితాలు అందించిందని అన్నారు. పంచాయతీ ఎన్నికల కారణంగా ఈ కార్యక్రమం అమలులో కొంత గ్యాప్ వచ్చిందని, నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులు మరింత ఉత్సాహంగా ఈసిఆర్ రెండవ దశ అమలుకు మరింతగా కృషి చేయాలని సూచించారు. మొదటి నెల ఉపాధ్యాయుల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ మేరకు పిల్లల కోసం రెండు రకాల స్టడీ మెటీరియల్స్ సిద్ధం చేశామని, వెనుకబడిన విద్యార్థులకు బేసిక్స్ మరింత బలోపేతం చేసేలా మెటీరియల్, మంచి ప్రగతి సాధించిన విద్యార్థులకు వైవిధ్యమైన పదాలతో కూడిన మెటీరియల్ తయారు చేశామని అన్నారు.ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం రెండవ విడత 45 రోజుల పాటు నిర్వహించాలని, ప్రస్తుతం మనం చేసే కార్యాచరణతో పిల్లలలో పఠన సామర్థ్యం గణనీయంగా పెరుగుతోందని ఆశించారు. ఫిబ్రవరి నెలలో జరిగే ఎఫ్.ఎల్.ఎన సర్వే లో మన జిల్లా నుంచి మంచి పురోగతి వస్తుందని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రతి బుధవారం అసెస్మెంట్ తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్, సత్తుపల్లి, చింతకాని, బోనకల్ మండలాలో మంచి ఫలితాలు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి చిన్న చిన్న వ్యాఖ్యలు చదివే సామర్థ్యం కలిగి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈసిఆర్ ప్రారంభించిన మొదటి వారం కేవలం 11 శాతం స్టూడెంట్స్ మాత్రమే వ్యాఖ్యాలు చదివే సామర్థ్యంతో ఉన్నారని , డిసెంబర్ 28 నాటికి 38 శాతానికి చేరిందని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు జీవిత కాలం ఉపయోగపడే సామర్థ్యాన్ని మనం అందిస్తున్నామని తెలిపారు. రెండవ దశ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలులో పదాలు చదివే సామర్థ్యం ఉన్న పిల్లలు వ్యాఖ్యలు చదివేలా, అక్షరాలను చదివే పిల్లలు పదాలు చదివేలా సామర్థ్య పెంపుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో 75 శాతం విద్యార్థులకు వ్యాఖ్యలు చదివే సామర్థ్యం రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పాఠశాలలో కొనసాగించాలని ప్రతి రోజు ఒక గంట సమయం రీడింగ్ కోసం కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేశామని, పిల్లలు బట్టి పద్ధతులలో చదవకుండా ఆ పదాన్ని ఆ శబ్దం ఎందుకు వస్తుందో ఫోనెటిక్స్ తో నేర్చుకోవాలని అన్నారు. అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయుల నుంచి ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు ద్వారా వచ్చిన ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ, సియంఓ ప్రవీణ్ కుమార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రైతులకు సరిపడా యూరియా అందుబాటు.. అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



- యూరియా పై రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దు
- యూరియా పంపిణీ కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -6:** జిల్లాలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం కొనిజర్ల మండలం పెదగోపతి, చింతకాని మండలం నాగిలిగొండ లలో ఏర్పాటుచేసిన యూరియా పంపిణీ కేంద్రాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.

యూరియా నిల్వ, రైతులకు యూరియా సరఫరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 185 యూరియా పంపిణీ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అన్ని పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించామన్నారు. పంపిణీ కేంద్రాలకు వచ్చిన రైతులకు టోకెన్లు అందజేసి, యూరియా పంపిణీ చేస్తున్నట్లు, రైతులకు పంపిణీ కి కావాల్సిన యూరియా జిల్లాలో అందుబాటులో ఉన్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

## 12,682 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -06:** జిల్లాలో ప్రస్తుతం 12,682 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత ఉందని, ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అన్ని మండలాల్లో రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకు రావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 12 వేల 682 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 25 వేల 773 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా కేంద్రాల వద్ద టెంట్, కుర్చీలు, త్రాగునీరు అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు, రైతులు టోకెన్లు పొంది, వాటి ప్రకారం నిశ్చింతగా యూరియా తీసుకొని వెళుతున్నట్లు కలెక్టర్ అన్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా 185 కేంద్రాల్లో యూరియా పంపిణీ జరిగినట్లు కలెక్టర్ అన్నారు.

జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని అన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కావాల్సిన యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని తెలిపారు. ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి- 06:** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.

సత్తుపల్లి పట్టణం కాకర్లపూడి సర్కిల్ దాటిన తర్వాత ఉన్న ఆర్ఆర్ చికెన్ సెంటర్ వల్ల చుట్టుపక్కల నివసించే ప్రజలకు దుర్గంధంతో అనేక ఇబ్బందులు ఎదురవు తున్నాయని, అక్కడి నుంచి చికెన్ సెంటర్ తరలించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ధంసలాపురం గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసితులు రాంప్ 3 ఎంట్రీ, ఎగ్జిట్ దగ్గర ఉన్న ప్లాట్ లకు దారి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి ఎన్.హెచ్.ఏ.ఐ. కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన సాధన సుబ్బమ్మ తన కుమారుడు మోసం చేసి చివరిగా మిగిలి ఉన్న 30 గుంటల భూమి బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, పొలం తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డి.ఎల్.ఎస్.సి. సెక్రెటరీ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ శ్రీకృష్ణ నగర్ లో పందుల బెడద తీవ్రంగా ఉందని, తగు చర్యలు తీసుకోవాలని శ్రీకృష్ణ నగర వాసులు దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఖమ్మం అర్బన్ మండలం 16వ డివిజన్ కు చెందిన ఎం. నర్సింహా రెడ్డి ధంసలాపురం గ్రామం దగ్గర కొత్తగా నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కనే ఉన్న తన పొలంలోకి వెళ్ళే దారి ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ మృతికి లియాఫి సంఘం నాయకుల ఆర్థిక సాయం....



**పెబ్బేరు జనవరి05 (సి కే న్యూస్)** వనపర్తి ఎల్ఐసి బ్రాంచ్ లో ఏజెంటుగా పనిచేస్తున్న జగదీశ్వర్ ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందగా విషయం తెలుసుకున్న వనపర్తి ఎల్ఐసి బ్రాంచ్ లియాపి సంఘం నాయకులు సోమవారం వనపర్తి పట్టణ కేంద్రంలో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వనపర్తి బ్రాంచ్ లియాఫి యూనియన్ తరపున 25వేల రూపాయలు మరియు ఏజెంట్ మిత్రుల సహకారంతో 25వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వనపర్తి బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్లకు ఎలాంటి ఆపద వచ్చిన ఎల్లవేళలా లియాఫి యూనియన్ అండగా ఉంటుందని లియాఫి సంఘం అధ్యక్షుడు కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో లియాఫి సంఘం కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి ఆర్ జే. ప్రభాకర్, బ్రాంచ్ మేనేజర్ చక్రవర్తి,ఏబీఎం మహేష్,ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కళ్యాణ్,మరియు జోనల్ లీడర్లు తిరుపతయ్య,నరేందర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు ఇందిరామన్యం,వైస్ ప్రెసిడెంట్ కతాల్ మియా,నాగరాజు,రామచందర్,మన్యం,నక్క కృష్ణయ్య,కృష్ణ మరియు ఏజెంట్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# ఫ్లాగ్ షిప్ కార్యక్రమాల వివరాలను రెగ్యులర్ గా అప్ డేట్ చేయాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సిబ్బంది హాజరు బయో మెట్రిక్ విధానంలో నమోదు చేయాలి
- ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -06:**ఫ్లాగ్ షిప్ కార్యక్రమాల వివరాలను రెగ్యులర్ గా అప్ డేట్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.
కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలు, సన్న బియ్యం, రేషన్ కార్డులు, ధాన్యం కొనుగోలు మొదలైన వివిధ కార్యక్రమాల అమలు వివరాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నిర్ణీత గూగుల్ షీట్ ప్రొఫార్మలో ప్రతి శుక్రవారం అప్ డేట్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను జనవరి 9 వరకు డిస్పోజ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి దరఖాస్తును అటెండ్ చేయాలని, మన పరిధిలో లేని దరఖాస్తులను సంబంధిత కార్యాలయాలకు బదిలీ చేయాలని, నిబంధనల ప్రకారం చేయలేని దరఖాస్తులను కారణాలు తెలుపుతూ తిరస్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులు పెండింగ్ పెట్టవద్దని కలెక్టర్ అన్నారు.
సర్వే ల్యాండ్ రికార్డ్స్ 31 పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు పంపే దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో క్లియర్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల హాజరు బయోమెట్రిక్ విధానంలో తప్పని సరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
ఎన్ఎస్పీ క్వార్టర్స్ స్థితిగతులపై నివేదిక అందించాలని అన్నారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ లైన్ తరలింపు కోసం డీడీ చెల్లించినా కూడా పనులు ప్రారంభం కావడం లేదని, విద్యుత్ శాఖ అధికారులు పనులు వేగవంతం చేయాలని అన్నారు. చింతకానిలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు 3 ఎకరాల స్థలం గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ ఖమ్మం1 బ్రాంచ్‌లో ఘనంగా హ్యాపీ క్లబ్ ప్రోగ్రామ్



**సికె న్యూస్ ప్రతినిధి ఎన్‌టిఆర్ సర్కిల్ ఖమ్మం :** శ్రీ చైతన్య స్కూల్, ఎన్‌టిఆర్ సర్కిల్, ఖమ్మం1 బ్రాంచ్‌లో హ్యాపీ క్లబ్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
విద్యార్థులు శాస్త్రీయ నృత్యాలు, పాటలు తదితర సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని అందరినీ అలరించారు. ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనడంతో ఈ కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది.
ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీమతి శ్రీ విద్య, డీజీఎం శ్రీ చేతన్ మాథుర్ , ప్రిన్సిపాల్ రావూరి నివేదిత, వైస్ ప్రిన్సిపాల్ యాచమనేని శశాంక్ మరియు ఇతర ఉపాధ్యాయులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నివేదిత మాట్లాడుతూ, సంతోషంగా ఉండడం ఎంత ముఖ్యమో, ఇతరులతో సంతోషంగా ఎలా మెలగాలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు వివరించారు. సంతోషం జీవితంలో విజయానికి కీలకమైన అంశమని ఆమె పేర్కొన్నారు.
ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సానుకూల ఆలోచనలను పెంపొందించి, ఆనందంగా జీవించే దిశగా ప్రోత్సహించిందని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

# టిఆర్పిఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద 10 విడత అన్నదానం





- అన్నదాన కార్యక్రమానికి సహకరించిన మిత్రులు దాతలకు ధన్యవాదాలు తెలిపిన అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని
- పదో విడత అన్నదాన కార్యక్రమానికి సహకరించిన బిజెపి సీనియర్ నాయకులు మెరుగు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు : ఇంద్రపాల సత్యనారాయణ

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీకే న్యూస్** తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ - మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం పదవ విడత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంస్థ అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని మాట్లాడుతూ మిత్రులు దాతల సహకారంతో కలెక్టర్ కార్యాలయం వద్ద పదో విడత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించిన దాతలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. గత పది విడతల నుండి కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వృద్ధులు వికలాంగులు మహిళలు సందర్శకులకు సుమారు 1000 నుండి1500 మంది వరకు అన్న అన్నదానం అందించామని ఆమె వివరించారు. మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ మరింత ఎక్కువ మందికి అన్నదానం చేస్తామని ఆమె అన్నారు. పదో విడత అన్నదాన కార్యక్రమానికి సహకరించిన బిజెపి సీనియర్ నాయకులు, నాగారం డివిజన్ చందీస్వర్ నగర్ కాలనీ అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ రెడ్డికి సంస్థ తరఫున ధన్యవాదాలు తెలిపారు. మేము చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ మాకు అండగా నిలుస్తున్న నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డికి ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. మా సంస్థపై మీ ఆధార అభిమానాలు మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు పరిరక్షణ సమితి స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు దావత్ అరుణ్ కుమార్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అంబాల విష్ణు, జిల్లా కోశాధికారి చిక్కుడు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోర్డులను వ్యతిరేకిస్తూ అంసెంబ్లీలో తీర్మానం చేయాలి

- బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ ఇఫ్టూ, ఏ.ఐ.ఎఫ్.టి.యు. ప్రతినిధుల డిమాండ్.
- మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో సమర్పించిన వినతిపత్రం.



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సీకే న్యూస్**
కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయించి, కేంద్రానికి పంపాలని బహుజన లెఫ్ట్ కార్మిక సంఘాల-జేఏసీలోని ఐ.ఎఫ్.టి.యు జాతీయ కన్వీనర్ షేక్ షావలి, ఏ.ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర అధ్యక్షులు వై.మల్లేష్ డిమాండ్ చేస్తూ, మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో 2026, జనవరి-5, సోమవారం రోజున సమస్యలపై అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ విజయేంద్ర రెడ్డి కి వినతపత్రాన్ని సమర్పించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలైన నాలుగు లేబర్ కోడ్ ల బిల్లు 2020, విత్తన బిల్లు 2025, విద్యుత్ (సవరణ) బిల్లు, 2025, విబి-జి ఆర్ఎంఎం జి చట్టం 2025 లకు వ్యతిరేకంగా 2026 ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సమ్మెకు జాతీయ కార్మిక, రైతు సంఘాల జేఏసీ పిలుపునిచ్చాయని, తెలంగాణ బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ కూడ సమ్మెకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించిందని గుర్తుచేశారు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అప్రజాస్వామిక ప్రజావ్యతిరేక కార్పోరేట్, ఆధిపత్య ఆర్థిక విధానాల వలన నేడు అన్నిరంగాలు తీవ్ర సంక్షోభాలకు గురౌతున్నాయని అన్నారు. అందులో బాగంగా వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నిరకాల ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడేలా ప్రభుత్వ ద్రుష్టికి తీసుకెళ్ళాలని అడిషనల్ కలేక్టర్ కి విజ్ఞప్తి చేశారు. 2016 లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని, ఔట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులు విధి నిర్వహణలో మృతి చెందితే వారి కుటుంబ సభ్యులకు 50 లక్షల ఎక్స్ గ్రేసియా, సహజ మరణం చెందితే 25 లక్షల రూపాయలు ఎక్స్ క్రేసియా ఇవ్వాలని, రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు అరికట్టేందుకు తగిన చర్యలు చర్యలు చేపట్టాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రభుత్వ శాఖల్లోనీ ఔట్ సోర్సింగ్ కార్మిక ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఆ లోపు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోర్డులను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, అంసెంబ్లీలో తీర్మానం చేయాలని షేక్ షావలి, మల్లేష్ తోపాటు పిఓడబ్ల్యూ(విముక్తి) పి.సునీత ఈసందర్భంగా డిమాండ్ చేశారు.

## రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ప్రధాన కార్యదర్శి రాజును సన్మానించిన, సంగారెడ్డి జిల్లా అసోసియేషన్



**జనవరి 05 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట / చేగుంట మండలం, తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా 33 జిల్లాల, 48000 ( నలభై ఎనిమిది వేయిల)మెడికల్ షాపులకు, చేగుంట గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు శ్రీ తోడుపునూరి రాజు ఎన్నికైనందున తనని సంగారెడ్డి జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సోదరులు అందరు వారిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం ఒకరికొకరు స్వీట్స్ పంచుకొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ ఈ కృష్ణయ్య, సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ ఏ సంతోష్, సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ ఏ దశరథ, సంగారెడ్డి టౌన్ ట్రెజరర్ కే కృష్ణ, తెలంగాణ పి ఎస్ స్ మెంబర్ ఏ ఈశ్వర్, ఇస్నాపూర్ ప్రెసిడెంట్ రమేష్, నారాయణఖేడ్ టౌన్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, నారాయణఖేడ్ ట్రెజరర్ దుర్గేష్, పి శ్రీనివాస్ గౌడ్, నర్సింలు, మచేందర్, యాదగిరి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి.

- జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు మంకెన రమేష్ .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
మార్చ్ 24 ఏప్రిల్ తర్వాత రిటైర్మెంట్ ఉద్యోగస్తుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మంకెన రమేష్ డిమాండ్ చేశారు. 24 నెలల నుంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందకపోవటంతో వేలాది మంది కుటుంబాలు బజార్ పాలవుతున్నాయని, అటువంటి వారికి ప్రభుత్వం బెనిఫిట్స్ అందించక పైగా శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న 60 సంవత్సరాల పైబడి ఉన్న ఉద్యోగస్తుల్ని అన్యాయంగా అరెస్టు చేయటం శోచనీయమన్నారు. మండలంలో కూడా ఇద్దరు ఉపాధ్యాయులని నిద్రలో అరెస్టు చేయటం మంచిది కాదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఏక మొత్తంలో వాళ్ళ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని ఆయన కోరారు.

## అభిషేక ప్రియుడికి ఘనంగా అభిషేకం ....

- అన్న ప్రసాద దాత గోనెల వెంకటేష్ (గురు స్వామి )
- ఒక లక్ష రూపాయలు విరాళం..





**పెబ్బేరు మున్సిపాలిటీ జనవరి /5 (సికె న్యూస్ )**శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పెబ్బేరు గుడి నందు ఈరోజు శివ మండల దీక్ష చివరి రోజున కావున 35 మంది మాలాధారణ వేయడం జరిగింది. మొత్తం 115 మంది శివ స్వాములు శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈరోజు అభిషేకాలు భజనలు మారిమోగాయి, అదేవిధంగా శివ స్వాములకు మండల దీక్ష అయిపోయేంతవరకు స్వాములకు అన్నదాత బజ్జీల వెంకటేష్ గురు స్వామి విరాళంగా ఒక లక్షలు రూపాయలు గుడి కమిటీకి అందజేశారు, వీరికి ఆ పార్వతీ పరమేశ్వర ఆశీస్సులు వీరి కుటుంబానికి ఉండాలని మనసారా కోరుతు. తెలంగాణలోనే రెండోవ స్పటిక లింగంతో పెబ్బేరులో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయం కావున గుడి నిర్మాణంలో ఉంది. విరాళం ఇచ్చేవారు గుడి అకౌంట్ కు వేయగలరు..ూాఎెశీబత్ అశీ:- 50200107233605,
×ఖీూజ :- ఎణఖీజ0002095,
దీూచీఖ:ఎణఖీజ



# సుకుమార్ సినిమాకు చరణ్ టార్గెట్?



టాలీవుడ్ లో ఉన్న టాలెంటెడ్ అండ్ స్టార్ డైరెక్టర్లలో సుకుమార్ కూడా ఒకరు. తన సినిమాలతో ఆడియన్స్ ను మెప్పించే సుకుమార్ పుష్ప, పుష్ప2 సినిమాలతో దేశ వ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ ను సొంతం చేసుకున్నారు. ఈ రెండు సినిమాల కోసం సుకుమార్ తన కెరీర్లో చాలా సమయాన్నే వెచ్చించారు. టైమ్ తీసుకున్నా సరే దానికి తగ్గ ఫలితాన్ని ఆ సినిమాలతో సుకుమార్ అందుకున్నారు.

**సుకుమార్ మూవీ కోసం రెడీ అవుతున్న చరణ్**

అల్లు అర్జున్ తో పుష్ప, పుష్ప2 సినిమాలు చేసి మంచి డిమాండ్ ఏర్పరచుకున్న సుకుమార్ తన తర్వాతి సినిమాను మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో చేయడానికి రెడీ అవుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చింది. మరోవైపు చరణ్ కూడా తాను ప్రస్తుతం చేస్తున్న పెద్ది సినిమాను పూర్తి చేసి, సుకుమార్ సినిమాను చేయానికి సిద్ధమవుతున్నారు.

**జులై లేదా ఆగస్టులో మొదలవనున్న షూటింగ్**

సుకుమార్, రామ్ చరణ్ కలయికలో గతంలో రంగస్థలం అనే సినిమా వచ్చి అది బ్లాక్ బస్టర్ గా నిలిచిన సంగతి తెలిసిందే. అలాంటి వారిద్దరి కలయికలో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ మూవీపై అందరికీ విపరీతమైన అంచనాలున్నాయి. చరణ్ కెరీర్లో ఈ ప్రాజెక్టు 17వ సినిమాగా తెరకెక్కుతుండగా, ఈ మూవీ షూటింగ్ జులై లేదా ఆగస్ట్ నెలల్లో స్టార్ట్ అవనున్నట్టు తెలుస్తోంది.

**ఏడాది లోపే పూర్తి చేయాలని టార్గెట్**

అయితే ఈ ప్రాజెక్టు గురించి ఇప్పుడో ఇంట్రెస్టింగ్ అప్డేట్ తెలుస్తోంది. ఈ సినిమాను రామ్ చరణ్ సంవత్సరం లోపే పూర్తి చేయాలనుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. ఏడాది కంటే ఎక్కువ టైమ్ పట్టే సినిమాలను ఇకపై చేయడానికి రామ్ చరణ్ ఆసక్తి చూపడం లేదని, సినిమాలు ఎక్కువ చేయాలనే ఉద్దేశంతోనే చరణ్ ఈ డెసిషన్ తీసుకున్నారని అంటున్నారు. గేమ్ ఛేంజర్ కోసం కెరీర్లో ఎంతో టైమ్ ను వృధా చేసుకున్న చరణ్ ఇకపై అలాంటి తప్పులు చేయకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. అదే నిజమైతే సుకుమార్ సినిమా నెక్ట్స్ ఇయర్ ఆగస్ట్ కు రిలీజయ్యే ఛాన్సుంది. మరి ఈ వార్తల్లో నిజమెంతన్నది తెలియాల్సి ఉంది.

**మార్చి 27న పెద్ది రిలీజ్**

ఆర్సీ17 ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ ను పూర్తి చేసిన సుకుమార్, ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ లో బిజీగా ఉన్నారని, ఈ సినిమాలో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటించనున్నారని టాక్ వినిపిస్తోంది. ఇక పెద్ది విషయానికొస్తే బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా మార్చి 27న పెద్ది ప్రేక్షకుల ముందుకు రానుంది.



## 2026 లో డబుల్ డోస్ కి రెడీ అయిన స్టార్స్



2025 లో దాదాపు స్టార్ హీరోలంతా స్కిప్ కొట్టేసారు. కొత్త సినిమా షూటింగ్ లతో బిజీగా ఉండటంతో ఎలాంటి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురా లేకపోయారు. కానీ ఆ గ్యాప్ ని 2026 లో డబుల్ డోస్ తో పుల్ ఫిల్ చేయబో తున్నారు. స్టార్ హీరోలంతా బ్యాక్ టూ బ్యాక్ రిలీజ్ లతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తోన్న 'ది రాజాసాబ్' సంక్రాంతి కానుకగా జనవరి 9న భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది. రీజనల్ సినిమాగానే మొదలైన ప్రభాస్ పాన్ ఇండియా ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకుని ఇండియా అంతటా భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఓపెనింగ్స్ సాధిస్తుంది? లాంగ్ రన్ లో వందల కోట్లు రాబడుతుందా? లేదా? అన్న డిస్కషన్ ఇప్పటికే షురూ అయింది. ఇక ప్రభాస్ హీరోగా హనురాఘవపూడి దర్శకత్వంలో పీరియాడిక్ డ్రామాగా 'పౌజీ' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. భారీ వార్ లో అందమైన లవ్ స్టోరీ ని సైతం టచ్ చేసాడు హను. సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. టీజర్, ట్రైలర్ రిలీజ్ తర్వాత అవి పీక్స్ కు చేరతాయి. ఈ చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. అంటే 'రాజాసాబ్' రిలీజ్ అనంతరం ఆరు నెలల గ్యాప్ లోనే ప్రభాస్ ప్రేక్షకుల మధ్యలో ఉంటారు. మెగాస్టార్ చిరంజీవి కూడా ఈ సంక్రాంతికి 'మనశంకర వరప్రసాద్ గారు' అంటూ రచ్చ చేయడానికి సిద్దమయ్యారు. హిలేరియస్ ఎంటర్ టైనర్ గా అనీల్ రావిపూడి మార్క్ చిత్రంగా రిలీజ్ అవుతుంది. ఈసినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇది రిలీజ్ అయిన వెంటనే చిరంజీవి నటిస్తోన్న మరో చిత్రం సోషియా ఫాంటసీ థ్రిల్లర్ 'విశ్వంభర' ప్రేక్షకుల ముందుకొస్తుంది. సమ్మర్ కానుకగా రిలీజ్ చేయాలని చూస్తున్నారు. జనవరి అనంతరం రెండు..మూడు నెలల గ్యాప్ లోనే 'విశ్వంభర' రిలీజ్ కు అవకాశం ఉంది. అలాగే నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మరో మాస్ ఎంటర్ టైనర్ 'ది ప్యారడైజ్' మార్చిలో రిలీజ్ అవుతుంది. గ్లోబల్ రేంజ్ లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఈసినిమా అనంతరం సుజిత్ దర్శకత్వంలో 'బ్లడీ రోమియో' మొదలవుతుంది. ఈ చిత్రం ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. అలాగే విక్టరీ వెంకటేష్ కూడా రెండు సినిమాలతో సందడి చేయనున్నారు. ఇప్పటికే 'ఆదర్శ కుటుంబం హౌస్ నెంబర్ 47 'సెట్స్ లో ఉంది. త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తోన్న ఓ క్లాసిక్ ఎంటర్ టైనర్ ఇది. ఈ సినిమాతో పాటు 'దృశ్యం 3' చిత్రాన్ని కూడా పట్టాలెక్కించడానికి వెంకీ రెడీ అవుతున్నారు. ఈసి నిమా కూడా ఏడాది ముగింపులోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఇదే ఏడాది మాతృక వెర్షన్ మాలీవుడ్ 'దృశ్యం 3' కూడా రిలీజ్ అవుతోన్న నేపథ్యంలో తెలుగు వెర్షన్ రిలీజ్ డిలే చేయడానికి వీలు లేదు.